# బైబిలు యొక్క అసమానత్వం

"దైవ ప్రేరేపితమైన అనేక గ్రంథాలలో బైబిలు ఒకటి" అనే ప్రతిపాదన గ్రంథ రాజమునకు మర్యాదలేకుండ మాట్లాడడమే ఔతుంది. ఏదియేలాగున్నా, అలాటి ప్రతిపాదన సరిగ్గా శోధించి మాట్లాడని వారి ప్రభావమైయుంటుంది.

తక్కిన మత గ్రంథాలు ఎంతటి తక్కువైనవంటే, వాటితో పోల్చడంకంటే, తారతమ్యమే ఎక్కువ. అందలి విషయాలు, జనులపై వాటి ప్రభావం దృష్టితో చూస్తే, బైబిలు ప్రక్కన యితర గ్రంథాలు ఉండ తగవు. నీవు చదివే బల్లమీద ఎడమవైపు, నీకు యిష్టమైతే, వాటిని పేర్చుకో; కాని కుడివైపున మాత్రం బైబిలు ఒక్కదాన్నే పెట్టి వాటిమధ్య ఖాళీవుంచు. క్రైస్తవ్యానికి యితర మతాలకు మధ్యనున్న దూరం అనంతం.

బైబిలు అరవైయ్యారు రచనలు ఎలా ఒకే ఉద్దేశంలోనికి అమర్చబడ్డాయో చూచాం. దాదాపు నలభైమంది లేఖకులచే వ్రాయబడినా, అమోఘమయిన ఏకత్వాన్ని అవి ప్రదర్శించాయి. దానికి భిన్నంగా, యితర మతాల పవిత్ర గ్రంథాలుగా చెప్పుకునేవి పొందికలేని సమకూర్పులైయున్నాయి.

సద్భావనతో బైబిలు కథనం ఏకమైయుండడం మాత్రమేగాక, రాబోవు సంగతులను చెప్పడానికి బైబిలు వందల సార్లు సాహసించింది. వాస్తవంగా, ప్రవచనమనే పరిధిలో నిజమైన దైవ ప్రేరేపణకు, నకిలీకీ సత్వరమైన ఏర్పాటు చేయనగును. బైబిలుతో పాటు యితర గ్రంథాలను పేర్కొనేవారు, యితర గ్రంథముల యొక్క ప్రవచనాలను పేర్కొనరు, ఎందుకంటే అవి లేవు గనుక. ఏదియేలాగున్నా, శతాబ్దాలకు, వెయ్యి సంవత్సరాలకు ముందు చెప్పబడిన బైబిలు ప్రవచనాలు స్పష్టమైన నెరవేర్పులను కనుపరచాయి.

ఇతర పవిత్ర గ్రంథాలని చెప్పుకునేవాటికంటే బైబిలు విశిష్టతకు మరియొక గురుతు దాని ఉపదేశ లక్షణం. హిందుమతం, బౌద్ధమతం, షింటోమతం, జూరాష్ట్రియన్ మతం, కన్‌ఫ్యూషన్ మతం, ఇస్లామ్, క్రైస్తవ్యం అనే మత గ్రంథాలు వాటి బోధల ప్రాముఖ్యత పట్టికలో చూపబడింది.

## ఉన్నత స్థానమునన్నున్న తండ్రి

పరిశుద్ధుడుగాను, దయగలవాడుగాను, అక్కరగల తండ్రిగాను దేవున్ని బైబిలు మాత్రమే చిత్రిస్తుంది. బైబిల్లో మాత్రమే అక్షరంలోనేగాని, ఆత్మలోనేగాని యోహాను 3:16ను

కలిగియుంది. బైబిలు మతంలో తప్ప వేరెక్కడను (దానిలోనుండి భావాలను అప్పు తెచ్చుకొన్నవి తప్ప) దేవుని యొక్క పరిపూర్ణ దృశ్యం యివ్వబడలేదు.

బైబిల్లో (బైబిలుచే ప్రభావితం చేయబడిన మతాల్లోను) మాత్రమే దేవుడు ప్రత్యేకమైన స్వభావముగలవాడైనట్టు చూపబడ్డాడు. వేరే మత విధానాలలో సర్వోత్కృష్టమైన దేవుడు తక్కువ దేవతలతో శక్తిని పంచుకున్నట్టు చెప్పబడుతుంది. ప్రతి మతము హెచ్చు స్థాయిలోని సత్యాన్ని గూర్చి మాట్లాడతాయి, అయితే మన తండ్రిగా ప్రేమగల దేవునియందున్న సత్యాన్ని ఒకే ఒక్కటి మాట్లాడుతుంది.

## ఉన్నత స్థానమునన్న రక్షకుడు

తనకున్న సర్వస్వాన్ని తన సహోదరుల కొరుకు సమర్పించుకున్న స్వార్థరహితుడైన జేష్ఠ సహోదరుని బైబిలు మాత్రమే చిత్రిస్తుంది. ప్రతి మతము మానవ నిస్సహాయ స్థితిని గూర్చి మాట్లాడుతుందిగాని, ఒక్కటి మాత్రమే దైవికమైన రక్షకుని గూర్చి తెలుపుతుంది. గుర్తింపబడిన మతముల నాయకులలో దేవుడైయున్నట్టి హెచ్చింపబడిన ప్రతిపాదన ఒక్కటి మాత్రమే చేసింది.

### ఉన్నతస్థాయి జీవితం

సార్వత్రిక సహోదరత్వము, అంచనా కట్టలేనంత అర్హత, సర్వమానవాళి యొక్క గౌరవాన్ని బైబిలు మాత్రమే చిత్రిస్తుంది. వినయంతో కూడినదైనా, నిరీక్షణతో కూడిన మానవ ఉద్దేశాన్ని అది చిత్రిస్తుంది. పవిత్రపరచబడిన కృతజ్ఞతగల పాపి ఆనంద దాయకమైన కుమారత్వానికిని, తండ్రితో ప్రేమతోకూడిన సహవాసానికిని స్వీకరింపబడిన విధానం మరి ఏ యితర విశ్వాస నియమంలోనూ లేదు. ప్రతి మతమును మనిషి యొక్క ఆశ్రిత స్థితిని వ్యక్తపరచుతుందిగాని, ఒక్కటి మాత్రమే దేవునితో సహవాసాన్ని ప్రసాదిస్తుంది.

తేలిక, హీనముకాని ప్రత్యేకమైన మానవ జీవితం యొక్క భావనను బైబిలు తెలియజేస్తుంది; ఈ జీవితం జీవింప యోగ్యమైనదని దేవుని వాక్యం మాత్రమే తెలియ జేస్తుంది. ఇతర మత సంబంధమైన పవిత్ర గ్రంథములుగా చెప్పబడేవి బ్రహ్మాండమైన ప్రభావాన్ని కనుపరచినప్పటికిని, ఆ ప్రభావం యొక్క తరహాలో వ్యత్యాసముంది. పైకిలేవనెత్తే, గొప్పచేసే బైబిలు యొక్క ప్రక్రియను యితర మతాలు చూపవు. యూదా మతం మరియు క్రైస్తవ్యం యొక్క లక్షణాలైన చిత్తము, పరిశుద్ధత, ప్రేమ అనేవి – క్రొత్తగా జన్మించిన జీవితాలలో ఈ లక్షణాలు – వాటిని ఏ యితర మతాలకంటెను వేరు చేసాయి. ఇతర మతాలు విమోచించేవి కావు, వ్యక్తులకు, సమాజ పునర్ నిర్మాణానికిని ఆటంకాలుగా ఉంటాయి. నిజమైన పరిశుద్ధతతో దేవునికి వ్యక్తిగతమైన భక్తిని కనుపరచేదాన్ని చిత్రించేది బైబిలు మాత్రమే. ఆత్మ సంబంధమైన అవలోకనము నిచ్చుటలో యిది ప్రత్యేకమైనది. కీడుకు మేలు చేయుమని మరి ఏ యితర మతంలోను చెప్పబడలేదు, కాని బైబిలు ననుసరించే క్రైస్తవ్యంలో మాత్రమే యిలా చెప్పబడింది. హెచ్చింపబడిన

బైబిలు దృష్టి నీతి విధులను సరియైన సందర్భంలో నిలిపి, వాటిని అనుసరించడానికి చాలా బలీయమైన ఉద్దేశాన్ని అది కలిగిస్తుంది.

**ఉన్నత స్థాయిలోనున్న నిత్యత్వము**

రాబోవు లోకంలో సమృద్ధియైన జీవాన్ని గూర్చి బైబిలు మాత్రమే మాట్లాడుతుంది, అది భౌతిక సుఖమునకు మించినదియు, ఇంద్రియ సంబంధము కానిదియునై యుంటుంది. ఈ జీవితానికి సంబంధించిన సుఖదుఃఖాలను అధిగమించి, అంతముకాని ఆత్మ సంబంధమైన సంతోషాన్ని బైబిలు మాత్రమే చిత్రిస్తుంది.

## ముగింపు

ఇతర మతాలలోవలె చెడ్డలేనిదిగాను, ఏ మతంలో మంచి ఉన్నా, దానినంతటిని కలిగినదియు, తక్కినవాటిని మించిన గుణాతిశయములు కలిగినదియుగా క్రైస్తవ్యమున్నది. ఇతర మతాలతోగల తారతమ్యాన్ని చూచినప్పుడు మాత్రమే క్రైస్తవ్యం యొక్క శ్రేష్ఠత గోచరిస్తుంది. ఇతర మతాలతో క్రైస్తవ్యాన్ని కలపడానికి ప్రయత్నించినప్పుడెల్ల భిన్నత గోచరిస్తూ, బైబిలు సంబంధమైన క్రైస్తవ్యం ఏకైకమైనదనే భావనను కలిగిస్తుంది. లోకమంతటి మీదను, తన సొంత యోగ్యతమీదను గల అవలోకనము ఇప్పటి ఈ జీవితంలోను, రాబోవుదానిలోను క్రీస్తుయొక్క శక్తి తన ఆత్మను ధరించినప్పుడు అది శాశ్వతంగా మార్చబడుతుంది.

## ప్రపంచపు ప్రధాన మత గ్రంథాలు మరియు సిద్ధాంతాలు

| మతము | మత గ్రంథం | దేవత్వపు సిద్ధాంతం | మానవత్వపు సిద్ధాంతం | భవిష్యత్ సిద్ధాంతం |
|---|---|---|---|---|
| హిందూ మతం | వేదాలు | దేవతల్లో దుర్గుణాలు<br>సర్వంలో దేవత్వం<br>బహు దేవతాభక్తి<br>ప్రకృతి ఆరాధన | కుల విధానం<br>బిక్షగాడు<br>తపస్సు<br>తీర్థయాత్రలు<br>ఆత్మహత్య<br>స్త్రీల తక్కువ స్థితి | పునర్జన్మ |
| బౌద్ధ మతం | త్రిపేటిక | నాస్తికత్వం | నైతిక జీవితం<br>వైరాగ్యము<br>బోధన<br>క్షమాపణ | నిర్వాణ |
| షింటో మతం | కోజికి | సృష్టి ఆరాధన<br>పితరుల ఆరాధన<br>చక్రవర్తి ఆరాధన | కన్ఫ్యూషన్ నీతులు<br>విశ్వాసపు స్వస్థతలు<br>ఆత్మహత్య<br>చక్రవర్తి చిత్తము | ఏమీలేదు |
| జొరాస్ట్రియన్ మతం | జెండవెస్తా | బహు దేవతాభక్తి<br>ద్వంద్వత్వము | ద్వేషము<br>ఖడ్గము | జీవితానంతరం |
| కన్ఫ్యూషన్ మతం | రాజు | నాస్తికత్వం<br>పితరుల ఆరాధన | సన్మార్గము | ఏమీలేదు |
| ఇస్లాం | కురాన్ | చట్టమునుసరించు<br>విధికి సంబంధించిన<br>ఏకేశ్వర విశ్వాసం | ఖడ్గము<br>బహు భార్యత్వము<br>ద్వేషము<br>స్త్రీల తక్కువ స్థితి<br>పాపము అనివార్యమైన | మానవుని భౌతిక<br>సుఖమునకు<br>సంబంధించిన<br>పరలోకం |
| క్రైస్తవ్యం | బైబిలు | తండ్రిగానున్న<br>ఏకేశ్వర విశ్వాసం | రక్షణ<br>కుమారత్వం<br>ఏక పత్నీవ్రతం<br>ప్రేమ, వ్యక్తిగత విలువ<br>బోధ, నమ్మిక కలిగించు<br>పరిశుద్ధత | ఆత్మ సంబంధమైన<br>పరలోకం |